



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 26 నవంబర్ 2023





# చారిత్రాత్మక నిర్ణయం తీసుకొనే సమయంలో అండగా నిలవాలి



★ తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి కావడం దశాబ్దాల కల

★ శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం దూసుకుపోతోంది

★ కుత్బుల్లాపూర్ ఎన్నికల ప్రచార సభలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'దశాబ్ద కాలం తరవాత తెలంగాణలో బలమైన రాజకీయ పక్షంగా జనసేన – బీజేపీ కలిసి వస్తున్నాయి. తెలంగాణ అంటే గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి ఒక్కటే కాదు.. మారుమూల ప్రాంతాలు సైతం తెలంగాణలో అభివృద్ధి దిశగా పయనించాలి. ఇలా పయనించాలి అంటే తెలంగాణలో బలమైన డబుల్ ఇంజన్ సర్కారు రావాలి' అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి శ్రీ కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ లో యువతీయువకులు, పెద్దలు జనసేనానికి నీరాజనాలు పలికారు. గజమాలలతో స్వాగతించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "2014 ముందు దేశ వాణిజ్య రాజధాని ముంబైలో చొరబడి మూడు రోజులపాటు తీవ్రవాదులు సాగించిన మారణ హోమం దేశ ప్రజలందరినీ కదిలించింది. ఎన్నో తీవ్రవాదుల దాడులు దేశంలో అశాంతిని, అభద్రతను పెచ్చుమీరేలా చేశాయి. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వచ్చాక శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో శత్రు దుర్భేద్యమైన దేశంగా తయారయింది. శత్రు దేశాలు భయపడేలా దేశ అంతర్గత భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో విదేశీ పెట్టుబడులు భారతదేశంలోకి వెల్లువలా వచ్చాయి. ప్రపంచంలోనే భారతదేశం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందింది. ఇది కచ్చితంగా ఓ బలమైన నాయకుడు సాధించిన విజయం. తెలంగాణలో సైతం శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో బలమైన నాయకత్వం రావాలి. డబుల్ ఇంజన్ సర్కారుతో తెలంగాణ మొత్తం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. జనసేన మద్దతుతో బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దానికి జన సైనికులు, వీర మహిళలు దన్నుగా నిలబడతారని ఆశిస్తున్నాను.

★ సామాజిక న్యాయం అన్ని వర్గాలకు అందాలి

దశాబ్దాలుగా రాజ్యాధికారం కోసం బీసీలు వేచి చూస్తున్నారు. రాజ్యాధికారం అందని ద్రాక్షగా మారిన వెనకబడిన వర్గాలకు తెలంగాణలో ముఖ్యమంత్రి పదవి ఇస్తామని బీజేపీ ప్రకటించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఎన్నో రాష్ట్రాలకు వెనకబడిన వర్గాల నుంచి ముఖ్యమంత్రులు చేసిన భారతీయ జనతా పార్టీ తెలంగాణకు సైతం బీసీలకు రాజ్యాధికారం ఇచ్చేందుకు ముందుకు రావడం శుభ పరిణామం. ఇలాంటి చారిత్రాత్మక సమయంలో కచ్చితంగా బీజేపీకి అండగా నిలిచి అధికారంలోకి తీసుకురావాలి. సామాజిక న్యాయం అన్ని వర్గాలకు సమానంగా దక్కినప్పుడే రాజ్యాధికార ఫలాలు సమానంగా అందరికీ అందుతాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు మంచి నాయకుడు. సమస్య వస్తే బలంగా పోరాడగలిగే సత్తా ఉన్న నాయకుడు. ఆయన గెలుపు కోసం జన సైనికులు, వీర మహిళలు కష్టపడి పని చేసిన తీరు అభినందనీయం. జనసేన నాయకుడు శ్రీ సతీష్ మనస్ఫూర్తిగా శ్రీశైలం గౌడ్ గారి గెలుపు కోసం కృషి చేయడం రెండు పార్టీల ఐక్యతను తెలియజేస్తుంది. ఇదే స్ఫూర్తితో బీజేపీతో భవిష్యత్తులోనూ ప్రయాణం ఉంటుంది. రెండు పార్టీల కార్యకర్తలు ఐకమత్యంతో సమష్టి కృషితో ఎన్నికల్లో విజయం దిశగా పోరాడాలి" అన్నారు.

★ ఎల్.బి. నగర్ నియోజకవర్గం సభలో..



తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి ఎల్.బి. నగర్ నియోజకవర్గం వనస్థలిపురం ప్రచార సభలోను శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "తెలంగాణ ఎన్నికల్లో జనసేన బలపరిచిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు పూర్తి స్థాయిలో అండగా నిలబడండి. తెలంగాణలో మార్పు మొదలు కావాలి. సామాజిక న్యాయం పూర్తిగా జరిగేలా బాధ్యత తీసుకుంటాం. శ్రీ సామ రంగారెడ్డి గారికి జన సైనికులు, వీర మహిళలు అండగా నిలుస్తున్నారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా ఖచ్చితంగా మీ ముందు ఉంటాను. జనసేన మద్దతుతో బీజేపీ అభ్యర్థిని గెలిపించినట్లే తెలంగాణ నుంచి సమగ్ర అభివృద్ధిని కలిసి సాధిద్దామ"న్నారు.

★ జయహో జనసేనాని

కుత్బుల్లాపూర్, వనస్థలిపురం ఎన్నికల సభలకు వెళుతున్న సమయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అశేష జనావళి అపూర్వ స్వాగతం పలికారు. యువత పెద్ద ఎత్తున తరలి రావడంతో మొత్తం రోడ్లు బ్లాక్ అయ్యాయి. ఇసుకేస్తే రాలనంత జన సందోహం వివిధ ప్రాంతాల నుంచి రావడంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన కారు పైకి ఎక్కి అందరికీ అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారిని చూసేందుకు, ఆయనతో కరచాలనం చేసేందుకు ఆసక్తి చూపారు. దారంతా జన సందోహంతో భాగ్యనగరం కొత్త కళ సంతరించుకుంది.







# డబుల్ ఇంజిన్ సర్కారుతో తెలంగాణ అభివృద్ధి పరుగులు



* అన్ని వర్గాలకు అధికారం అందాలి
* సామాజిక న్యాయంతోనే సమగ్ర అభివృద్ధి
* తెలంగాణ స్ఫూర్తితోనే ఆంధ్ర ప్రదేశ్ లో రౌడీలతో పోరాటం
* 2004 తర్వాత జరిగిన దోపిడీ మళ్లీ తెలంగాణలో జరగకూడదు
* బీసీలకు రాజ్యాధికారం ఇస్తామని బీజేపీ ప్రకటించడం గొప్ప విషయం
* జనసేన రాజకీయ ప్రస్థానంలో తెలంగాణకు ప్రాధాన్యం
* తాండూరు ప్రచార సభలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: ‘అధికారం, ఆర్థిక వనరులు తెలంగాణలో అన్ని వర్గాలకు సమానంగా అందాలి. ఎన్నో పోరాటాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణలో సామాజిక న్యాయం ఎంతో అవసరం. ఇప్పటి వరకు అధికారానికి దూరంగా ఉన్న బీసీలను తెలంగాణ ముఖ్యమంత్రి చేస్తామని, అదే లక్ష్యమని ప్రకటించిన బీజేపీ ఆలోచనను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను. అందరికీ అధికారం అందినపుడే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంద”ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం శ్రీ పవన్ కళ్యాణ్ గారు వికారాబాద్ జిల్లా, తాండూరు నియోజకవర్గ ప్రచార సభలో పాల్గొని ప్రసంగించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు. ఈ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా శ్రీ నేమూరి శంకర్ గౌడ్ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ “పోరాటాల పురిటిగడ్డ తెలంగాణ. ఇక్కడ ప్రతి అణువులోనూ ఆశయం దాగి ఉంటుంది. దేనికీ భయపడకుండా, కష్టానికి వెరవకుండా ముందుకు సాగే యువత తెలంగాణలోనే ఉంది. తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమం స్ఫూర్తితోనే నేను ఆంధ్రప్రదేశ్ లోనూ రౌడీ మూకలతో పోరాడగలుగుతున్నాను. ఈ నేల, గాలి ఇచ్చిన ధైర్యంతోనే రాజకీయాల్లో ముందడుగు వేయగలుగుతున్నాను. బండెనక బండి కట్టి అంటూ ప్రజా యుద్ధ నౌక శ్రీ గద్దర్ అన్న పాడిన పాటలే నా రాజకీయ అడుగులకు స్ఫూర్తి. తెలంగాణ అభివృద్ధి దశలో ముందుకు వెళ్లడానికి జనసేన పార్టీ పనిచేస్తుంది. నాకు పదవుల మీద ఆశ, అధికారం మీద ప్రేమ అనేవి లేవు. నాకు పునర్జన్మనిచ్చిన తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాను. బీజేపీ ప్రస్థానంలో 31 మంది బీసీ వర్గాలకు చెందిన వారిని ముఖ్యమంత్రులుగా చేశారు. బీసీ వర్గానికి చెందిన శ్రీ నరేంద్ర మోదీ గారి పాలనలో దేశం ముందుకు దూసుకువెళ్తోంది. తమ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు జరుగుతున్నాయని 16 ఏళ్ల శివ అనే యువకుడు నా దగ్గరకు వచ్చి పోరాడాలని కోరడం ఇప్పటికీ నాకు స్ఫూర్తి నింపుతుంది. ఇక్కడి యువతలో పోరాడే తత్వం, తప్పు జరిగితే ప్రశ్నించే తత్వం నన్ను కదిలిస్తుంది.

### * శ్రీ మోదీ నాయకత్వంలో దేశం పరుగులు తీస్తోంది



ప్రపంచంలోనే 5వ అద్భుతమైన ఆర్థిక వ్యవస్థగల దేశంగా భారతదేశం ఎదిగింది. బీసీలకు కేంద్ర ప్రభుత్వం వేల కోట్లను విడుదల చేసి, వారి అభ్యున్నతికి ఖర్చు చేయడం సామాన్య విషయం కాదు. అలాగే రూ.43 వేల కోట్లను కేంద్రం తెలంగాణ కోసం ఇచ్చింది. అన్ని విధాలుగా తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ ఆలోచిస్తోంది. ఉగ్రవాదాన్ని దేశం నుంచి రూపుమాపడంలోనే కాదు.. మా దేశంలోకి వచ్చి మీరు దాడులు చేస్తే, మీ ఇళ్లలోకి వచ్చి మరీ ప్రతీకారం తీర్చుకుంటామని శత్రుదేశాలకు గట్టి హెచ్చరికలు పంపేలా బీజేపీ పని చేస్తోంది. దీనివల్ల దేశంలో ఉగ్రవాదం తగ్గి, పారిశ్రామికీకరణ పెరిగింది. యువతకు అవకాశాలు వస్తున్నాయి. ఇదే తీరున దేశం ముందుకు సాగితే మరికొద్దిరోజుల్లోనే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. తెలంగాణలోనూ బీజేపీ నాయకత్వంలో ఇలాంటి సుస్థిరమైన అభివృద్ధి జరుగుతుందని బలంగా నమ్ముతున్నాను. రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఒకే రకమైన ప్రభుత్వాలు ఉంటే డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటు అయితే ఎంతో వేగంగా తెలంగాణ అభివృద్ధి దిశగా సాగుతుంది.

### * శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జలయజ్ఞం పేరుతో దోపిడీ

2004 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయలో జలయజ్ఞం పేరు చెప్పి విపరీతమైన దోపిడీ జరిగింది. అలాంటి పరిస్థితి మళ్లీ తెలంగాణలో రాకూడదు. అవినీతికి దూరంగా, అభివృద్ధికి దగ్గరగా ఉండే పాలన కావాలి. తెలంగాణ కోసం నిత్యం ఆలోచించే ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో, తెలంగాణలో బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణలోని అన్నీ వర్గాలకు బంగారు భవిత ఉంటుంది. ఇక్కడి ప్రజానీకానికి నేను చివరి వరకు అండగా నిలుస్తాను. మీకు ఎలాంటి సమస్య వచ్చినా నేను దాన్ని తీర్చేందుకు ముందు ఉంటాను. సుమారు 3 దశాబ్దాల తర్వాత అయినా వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి పదవి దక్కాలని బలంగా కోరుకుంటున్నాను. బీజేపీ అధి నాయకత్వం మాట ఇస్తే కచ్చితంగా అది తీరుతుంది. తన జాతి కోసం పోరాడిన శ్రీ మంద కృష్ణ మాదిగ వంటి వ్యక్తిని గుండెల్లో పెట్టుకుంటానని మాట ఇచ్చిన శ్రీ మోదీ గారి నాయకత్వంలో అందరికి న్యాయం జరుగుతుంది. దేశం ఎంత భద్రంగా ఉందో, తెలంగాణ సైతం అంతే భద్రంగా ఉండాలంటే బీజేపీ – జనసేన కలయికలోని ప్రభుత్వం ఏర్పడాలి. నా వెంట 2004 నుంచి ప్రయాణం చేస్తున్న శ్రీ నేమూరి శంకర్ గౌడ్ ను తాండూరు ప్రజానీకం అక్కున చేర్చుకొని, గుండెల్లో పెట్టుకోవాలని కోరుతున్నాను. జనసేన ప్రస్థానంలో తెలంగాణకు ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని మాట ఇస్తున్నాను.’’ అన్నారు. ఈ సభలో తాండూరు నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి శ్రీ శంకర్ గౌడ్, నాగర్ కర్నూలు స్థానం నుంచి పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థి శ్రీ వంగ లక్ష్మణ్ గౌడ్, జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ శ్రీ కళ్యాణ్ శివ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి శ్రీ మండలి రాజేష్, బీజేపీ నాయకులు శ్రీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.





శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం
ఆదివారం, 26 నవంబర్ 2023

# లక్ష్మణ్ గౌడ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో సిజి రాజశేఖర్




శతఘ్ని న్యూస్: తెలంగాణ, నాగర్ కర్నూల్: నాగర్ కర్నూల్ జనసేన పార్టీ అభ్యర్థి వంగ లక్ష్మణ్ గౌడ్ కు మద్దతుగా పత్తికొండ నియోజకవర్గం సమావేశం నిర్వహణ బాధ్యులు సిజి రాజశేఖర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిజి రాజశేఖర్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ నందు పోటీ చేసిన బీసీ బిడ్డ వంగ లక్ష్మణ్ గౌడ్ గారికి కేటాయించిన గాజు గ్లాస్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాల్సిందిగా కోరారు. రాజకీయాల్లో అందరూ స్వార్ధం నిండిన సమాజం.. కుయుక్తులు పన్నే నాయకులు.. రంగులు మార్చే రాజకీయం, ఇదీ నేటి వ్యవస్థ. అస్తవ్యస్తమైన రాజకీయాల్లోకి నిస్వార్ధమైన మనసుతో.. కళంకం లేని వ్యక్తిత్వంతో.. సమాజానికి మేలు జరగాలనే ఏకైక లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి శ్రీ పవన్ కళ్యాణ్. సినిమా స్టార్ అయినా.. అశేష ప్రజాభిమానాన్ని లబ్దిగా చూడకుండా నా తెలుగు ప్రజలకు మంచి చేయాలనే తలంపుతో జనసేన పార్టీ స్థాపించి అలుపెరుగని పోరాటం చేస్తున్న జననేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు. పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే, యువ కెరటం వంగ లక్ష్మణ్ గౌడ్ గారు, ఈ పోరాటాల గడ్డ తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల సమరంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో జనసేన – బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా వంగ లక్ష్మణ్ గౌడ్ గారిని ఎన్నికల బరిలో నిలిచారు. వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి తెలంగాణ శాసనసభకు పంపించాలని.. ప్రజల సమస్యలు బలంగా మాట్లాడగల వ్యక్తి శ్రీ వంగ లక్ష్మణ్ గౌడ్ గారు ఇలాంటి వ్యక్తి విజయానికి ప్రతి మెగాభిమాని, జనసైనికులు కలసికట్టుగా పని చేసి జనసేన విజయానికి కృషి చేద్దాం. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలే మా ఆశయాలుగా ముందుకు కదులుదాం. నవంబర్ 30న జరుగబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎం మెషీన్లోని నెంబర్ 7లో ఉన్న గాజు గ్లాసు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి వంగ లక్ష్మణ్ గౌడ్ గారిని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని జనసైనికులు మెగాభిమానులతోపాటు నాగర్ కర్నూల్ నియోకవర్గ ప్రజలను కోరుతున్నాం తెలియజేశారు.














SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 26 నవంబర్ 2023

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం




## ఎన్ఆర్ఐ లతో సమావేశమైన జనసేన నాయకులు






శతఘ్ని న్యూస్: తెలంగాణ రాష్ట్రం, కూకట్ పల్లి: హైదరాబాద్ లో కుకట్ పల్లి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్ ఆర్ ఐ లతో సమావేశంలో రాజోలు నియోజకవర్గం జనసేన నాయకులు రాజేశ్వరరావు బొంతు, కుకట్ పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు చర్చించారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 26 నవంబర్ 2023







SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 26 నవంబర్ 2023